693) వరాళి

ప॥ పెట్టినదైన మెరుగు బీర కాయలోనిచిక్కు । దిట్ట కూళ ప్రాణులమై తిరుగుతగాకా ॥

చ॥ కాయము మోచి పుట్టి కర్మమున కొడిగట్టి । రోయబోతే మేనిలోనిరోత వోయీనా ।
పాయపువల దగిలి పాపపుణ్యముల జిక్కి । తీయబోతే వచ్చునా తెగరానిబంధము ॥

చ॥ జగములో గతువడి సంసారదుఃఖమంది । నగబోతే గొంతైనా నవ్వు వచ్చీనా ।
చిగురుటాస దగిలి చింతాజలధి బడి । యెగదిగ జూడబోతే యెందుకు నెక్కినది ॥

చ॥ పరమాత్మమతి గని భజనములెల్ల గడచి । ధరణి మాయలతోడితగు లున్నదా ।
సిరుల మించినయట్టి శ్రీవేంకటేశ్వరుని । మరిగి కొల్చిన మాకు మరి చింతలేలా ॥